# సిద్ధపాటు

టీచర్స్ గైడులోని పాఠాల ఉత్తమ నిరూపణ, మంచి సిద్ధపాటుతో సాధ్యం చేయబడింది. పాఠాన్ని సరిగా పరిచయం చేయడానికి ఒక వ్యక్తి తగినట్టుగా సిద్ధమైతే ఆ వ్యక్తి బాగా పాఠాన్ని తెలియజేస్తాడు.

ఉపాధ్యాయులు సిద్ధతతో పాఠాలను పరిచయం చేయడానికి సహాయపడేటట్లు టీచర్స్ గైడులో ఈ క్రింది సలహాలు యివ్వబడ్డాయి:

1. సమయాన్ని ప్రార్థనలో గడుపు, అంటే, తగిన సిద్ధతతో ఉండేలా, సరియైన స్వభావాన్ని లేక తత్వాన్ని కలిగియుండేలా, పాఠాన్ని ఉపదేశించడానికి నీవు ఏమి చేయాలో వాటిని చేసేలా, పఠనాన్ని తెరువబడిన మనస్సుతో చేసేలా, ఆ అంశంమీద బైబిలు ఏమి బోధిస్తుందో–దానిని స్పష్టంగా చూడగల శక్తిగలవాడయ్యేలా, అంశాన్ని ఎంత ఎక్కువగా గ్రహించడానికి వీలుంటుందో అంత సంపూర్ణంగా గ్రహించుటకును, నేర్చుకునేవారికి ఆ సమాచారాన్ని ఎలా గ్రహించాలో తెలిపేందుకు, క్రీస్తుకు మంచి ప్రతినిధిగా నిలిచియుండేలా ప్రార్థించు.

2. పాఠానికి సంబంధించిన (instructions) విషయ సూచనలన్నీ చదువు, అటు తరువాత పాఠాన్నంతా చదువు. లేఖానాలన్నీ ఒక్కసారి చూసుకో. లేఖన భాగాలన్నీ చూసుకోడం మాత్రమే కాదు, సందర్భాన్ని పూర్తిగా అర్థం చేసుకోడానికి, అటూ ఇటూ ఉన్న వచనాలను చదవడం కూడా చాలా ప్రాముఖ్యం. సమస్యలున్న లేఖన భాగాలను నిర్వహించగలిగేలా ఉపాధ్యాయుడు లేక ఉపదేశకుడు సిద్ధపడాలి (సిద్ధపడతాడు). పాఠంలోని ఉద్దేశానికినీ, పాఠంలోని ధారకును అతడు ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతాడు.

3. పాఠమంతటితో ఏమి సాధించాలనుకుంటావో తీర్మానించుకో, అప్పుడు పాఠంలోని ప్రతి భాగం యొక్క ఉద్దేశం, మరియు ప్రతి ప్రతిపాదన ఉద్దేశం ఏమైయ్యిందో తీర్మానించుకో. పాఠానికిగల ఉద్దేశం, అందులో ప్రతి భాగానికున్న ఉద్దేశమేదో – అది వ్రాసి ఉంచుకో.

4. బోధనొందే వ్యక్తిని మనస్సులో ఉంచుకొని పాఠాన్ని ఆలోచించు. అతని అవసరాలను, అతని మనో భావము, అతని పూర్వగాథ, బైబిలును గురించి అతని గ్రహింపు, భక్తిగలిగి ప్రభువును అనుసరించడంలో అతనికి సహాయపడే విధానాలు అనేవాటిని గూర్చి ఆలోచించు.

5. నేర్చుకొనే (విద్యార్థి) మనస్సులో ముద్రపడేలా, పాయింట్లు తేటగా ఉండేలా సహాయపడే ఉదాహరణలను గూర్చి ఆలోచించుకో. ఉపదేశాన్ని విద్యార్థి గ్రహించడానికి మంచి ఉదాహరణలు కేవలం సహాయపడడం మాత్రమే కాదు, పాఠం మీద శ్రద్ధను కూడా కలిగిస్తాయి.

6. లేఖన భాగాన్ని చదివేటప్పుడు విద్యార్థికి ఏది కావాలో తెలుసుకునేందుకు

సహాయపడే ప్రశ్నలను గూర్చి ఆలోచించు. పాఠానికి సంబంధించిన వచనంలోని సమాచారంమీదనే విద్యార్థి తన దృష్టిని నిలిపేలా మంచి ప్రశ్నలు సహాయపడతాయి. మరియు ఖాళీలకు (పూరించడానికి) ఏ మాటలు సరిపోతాయో చూడడానికి కూడా అవి సహాయపడతాయి.

7. పాఠాన్ని పరిచయం చేయడానికిని, పాఠాన్ని ఉపదేశించడానికిని, పాఠాన్ని సంగ్రహంగా చెప్పి ముగించడానికిని ప్రయత్నించు. పరిచయం విద్యార్థిని పాఠంకోసం సిద్ధపరచాలి. స్టడీ షీటులోని ప్రతి భాగంలో పాఠంలో అసలైన విషయాన్ని చర్చించాలి; చెప్పబడిన పాఠాన్ని సంక్షిప్తంగా చివరిలో చర్చించాలి.

ఒక ఉపాధ్యాయుడు లేక ఉపదేశకుడు ఈ విధంగా తనకు తాను సిద్ధపడ్డాక, ఆ పాఠంతో అలవాటుపడడానికి గాను, నిజమైన ఉపదేశపు అనుభవం కొరకు, దానిని (మొదట) ఒక స్నేహితునికి చెప్పవచ్చు. స్నేహపూరితమైన ఈలాటి వాతావరణంలో అపరిచితమైన పరిసరంలోని ఒత్తిడి లేకుండా, ఉపదేశకుడు బోధించే నేర్పును వృద్ధి చేసికొనడానికి ఇది సహాయపడుతుంది. ఆ పాఠం తొలిగా చెప్పేటప్పుడు, ఆ తరువాత అది ఎవరికి ఉద్దేశింపబడిందో వానిని తన మనస్సులో ఉంచుకోవాలి.

అటు ప్రాక్టీస్ కొరకు గాని లేక యిటు నేర్చుకునే వాని ఉపదేశం కొరకు గాని, ఒక పాఠం చెప్పిన పిమ్మట ఆ పాఠం చెప్పిన తన విధానాన్ని అతడు పరిగణించి చూచుకోవాలి. ఆ పరిశీలనకు గాను అతడు ఈ క్రింది ప్రశ్నలను ఉపయోగించుకోవచ్చు:

1. నేను పాఠాన్ని చాలినంతగా పరిచయం చేశానా?
2. ప్రతి భాగాన్ని నేను సరిగా చెప్పానా? ప్రతి భాగంలోని ఉద్దేశాన్ని సరిగా నెరవేర్చానా?
3. పరిచయంనుంచి పాఠం విషయంలోనికి, ఒక భాగంలోనుండి మరో భాగంలోనికి మరియు పాఠం విషయంనుంచి పాఠం ముగింపుకు సరళంగా మార్పు చేసికొంటూ వెళ్లేనా?
4. నా ప్రశ్నలు తేలికగా అర్థమయ్యాయా? మనం చదివిన లేఖనాల్లో ఉద్దేశించిన సందేశానికిగాను విద్యార్థిని (నేర్చుకునేవానిని) అవి సిద్ధపరచాయా?
5. నేను నా ఉదాహరణలను తగినట్టుగా ఉపయోగించానా? అవి పాఠాన్ని విశదీకరించాయా?
6. ప్రతి భాగానికున్న ఉద్దేశాన్ని, మరియు పాఠం ఉద్దేశాన్ని నేను నెరవేర్చానా?
7. ఈ పాఠంలో నేర్పాలనుకున్నదానిని విద్యార్థి గ్రహించాడా?
8. సారాంశాన్నంతా సంగ్రహంగా చెప్పి, నేను పాఠాన్ని ముగించానా?

పై పరిధుల్లో కొన్నింటిని తగిన విధంగా చేయనట్టు ఉపదేశకుడు తెలుసుకుంటే ఈసారి చెప్పేటప్పుడు దాన్ని మెరుగుచేయడానికి, అతడు మరికొంత సమయాన్ని వినియోగించాలి. తొలి పాఠం సరాసరిగా లేకపోవచ్చు. మంచి ప్రయత్నంతో చెప్పే ప్రతిసారి మెరుగుపరచుకోవాలి. పాఠం తేలికగా అర్థమయ్యేటట్టు చూడాలి.